తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
30 మే 2026
పేజీలు : 8
Follow :



## స్వదేశీ కుక్క పిల్లల దత్తత కార్యక్రమం

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి,మే 29,(జనం సాక్షి):** నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ? 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా మహిళా సంఘ సభ్యులు మరియు 18 సంవత్సరాలు నిండిన అర్హులైన మహిళా ఓటర్లకు ఈ చీరలను పంపిణీ చేయనున్నారు.మే 29 నుంచి జూన్ 3 వరకు నగరంలోని అన్ని డివిజన్లలో ప్రత్యేక కేంద్రాల ద్వారా చీరల పంపిణీ కొనసాగనుంది. ఆయా వార్డుల కార్పొరేటర్లు, వార్డ్ ఆఫీసర్ల సమన్వయంతో అర్హులైన మహిళలకు చీరలను అందించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ ద్వారా మహిళలకు ప్రత్యక్ష లబ్ధి కలగడంతో పాటు సిరిసిల్ల నేత కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హుడికి చేరేలా పారదర్శకంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం స్వదేశీ (ఇండీ) జాతి కుక్క పిల్లల దత్తత కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వదేశీ జాతి కుక్కల సంరక్షణకు ప్రజలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. దత్తత తీసుకున్న వారు కుక్క పిల్లలకు సకాలంలో టీకాలు వేయించి, వాటి ఆరోగ్యం, పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో చీరల పంపిణీ కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే స్వదేశీ జాతి కుక్కల దత్తత కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఖంఅూ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కార్పొరేటర్లు, మహిళా సంఘ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 720 మంది మహిళా సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు అధికారులు వెల్లడించారు.





## వరి కొయ్యలను కాల్చకండి పర్యావరణాన్ని పాడు చేయకండి

### కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి,మే 29,(జనంసాక్షి):** రైతులు వరి పంట కోసిన తర్వాత పొలం పై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని, అందువల్ల ఎవరు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.శు క్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న గిరక బావి గూడెంలో రైతులు వరి కొయ్యలను పొలంపైనే మిగతా 2లో

## సమయస్ఫూర్తితో స్పందించిన జువారి సిబ్బంది..

వార్తా లోపలి పేజీలో



## పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- స్వచ్ఛత, పారిశుధ్యం పై అవగాహన అలవర్చుకోవాలి
- ఆరోగ్యకరమైన వాతావరణానికి పరిశుభ్రత దోహదం
- బూడిదంపాడు పవర్ గ్రిడ్ స్టేషన్ ఇన్‌చార్జ్ అంకం పవన్ కుమార్



**కామేపల్లి,మే 29 (జనంసాక్షి):** పరిశుభ్రతను పాటించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని బూడిదంపాడు పవర్ గ్రిడ్‌స్టేషన్ ఇంచార్జ్, డీజీఎం అంకం పవన్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా పఖ్వాడా-కార్యక్రమంలో భాగంగా పవర్‌గ్రిడ్ ఖమ్మం సబ్‌స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశు భ్రత కార్యక్రమం నిర్వహించారు.పవర్‌గ్రిడ్ ఉద్యోగులు, ఏఎంసీ సిబ్బంది, భద్రతా సిబ్బంది ఇతర సహాయక సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పరిశుభ్రత పట్ల తమ బాధ్యతను చాటిచెప్పారు.సబ్‌స్టేషన్ ఆవరణతో పాటు సమీపంలోని బుడిదంపాడు గ్రామ బస్‌స్టాండ్ వద్ద పరిశుభ్రతకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రత పారిశుధ్యం అంశాలపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు.అనంతరం స్టేషన్ ఇన్‌చార్జ్ అంకం పవన్ కుమార్, డీజీఎం మాట్లాడుతూ పరిశు భ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఇలాంటి కార్య క్రమాలు పరిశు భ్రమైన, ఆరోగ్యకర మైన వాతావరణ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ రోజువారీ జీవితంలో కూడా పరి శుభ్రతను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం స్వచ్ఛతా పఖ్వాడా-2026 లక్ష్యాల పట్ల పవర్‌గ్రిడ్ ఖమ్మం నిబద్ధతను తెలియజేసి పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడింది.అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



### మత్తు పదార్థాలు రవాణా చేసిన, సేవించిన

## కఠిన చర్యలు

- ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి
- గంజాయి హాట్ స్పాట్స్ లపై ప్రత్యేక నిఘా
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**కొత్తగూడెం టౌన్ 29 జనంసాక్షి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం మిగతా 2లో



# వైభవంగా చిన్నారి గౌరీ నందన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## హాజరై ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి, అలివేలమ్మ




**గుర్రంపోడు మే 29 (జనంసాక్షి):** మండల పరిధిలోని ధరిష్పురం గ్రామ శివారులో గల కంచరకుంట నాగిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో పాశం దశరథ రెడ్డి గారి మనవడు గౌరీ నందన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగాయి. చిన్నారి జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు ఫంక్షన్ హాల్‌ను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ వేడుకకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేదికపై ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను చిన్నారి గౌరీ నందన్ రెడ్డి చేత కట్ చేయించారు. అనంతరం నాయకులు పాశం గోపాల్ రెడ్డి, అలివేలమ్మ మరియు కుటుంబ సభ్యులు చిన్నారికి కేక్ తినిపించి, అక్షతలు వేసి ఆశీర్వదించారు. బాబు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ శుభకార్యానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు మరియు రాజకీయ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన అతిథులందరికీ ఇరువర్గాల కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఫంక్షన్ హాల్ అంతా బంధువుల సందడితో, చిన్నారుల ఆటపాటలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ చిన్నారికి కానుకలు అందజేసి, జన్మదిన శుభాకాంక్షల వర్షం కురిపించారు.

# వరి కొయ్యలను కాల్చకండి పర్యావరణాన్ని పాడు చేయకండి

## కలెక్టర్ బి. చంద్రశేఖర్



తగలబెడుతున్నారని తెలుసుకొని అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడారు. వరికోయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని, వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి కోయ్యలను తగలబెట్ట వద్దన్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో వరి కొయ్యలను తగలబెట్టడం వలన ప్రాణాపాయం సంభవించిన విషయాలను ఆయన గుర్తు చేశారు. రైతులు వరికొయ్యలను తగలబెట్టకుండా ఉండేందుకుగాను వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ వరి కొయ్యలను పొలం పైన తగలబెట్టడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా, భూములు సారవంతం కోల్పోతాయని, అందువల్ల ఎవరు తగలబెట్టవద్దని చెప్పారు. ఎవరైనా ఇలా వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల ప్రమాదాల సంభవిస్తే అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు జిల్లా కలెక్టర్, ఎస్పీ వెంట ఉన్నారు.

# పచ్చి రొట్ట విత్తనాల సబ్సిడిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్ చంద్ర శేఖర్



**నల్లగొండ ప్రతినిధి, మే 29,(జనంసాక్షి):** రాష్ట్రం ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న పచ్చిరొట్ట ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ ఆవరణలో ఏర్పాటుచేసిన పచ్చి రొట్ట ఎరువుల విత్తనాల అమ్మకం కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పచ్చి రొట్ట ఎరువులను సబ్సిడీపై అందజేస్తున్నదని , జీలుగ విత్తనాలు కిలో 163.50 రూపాయల చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం కిలోకు 81.75 పైసలు సబ్సిడీ ఇస్తుందని, సబ్సిడీ తర్వాత రైతు కిలోకు 81.75 పైసలు చెల్లించాల్సి ఉంటుందని, 30 కిలోల బ్యాగు 2,452.50 రూపాయలు వెచ్చించి కొనుగోలు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే జనుము విత్తనాలకు సంబంధించి కిలో 155.60 ధర ఉండగా, ప్రభుత్వం కిలోకు 77.75 రూపాయల సబ్సిడీ ఇస్తుందని, తక్కిన 77.75 పైసలు రైతు చెల్లించి కొనాల్సి ఉంటుందని, 40 కేజీల జనుము విత్తనాల బ్యాగును రైతులు3110 రూపాయలు చెల్లించి కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. పచ్చిరోట్ట ఎరువుల వల్ల సాంద్రత పెరుగుతుందని, అలాగే నేలలో శక్తి, సారవంతం పెరుగుతాయని, తద్వారా పంట దిగిబడి పెరుగు తుందని కలెక్టర్ తెలిపారు. అందువల్ల రైతులు వచ్చిరోట్ట ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ద్వారా జిల్లాకు 3500 క్వింటాళ్ల జీలుగ, 500 క్వింటాళ్ల జనుము విత్తనాలు వచ్చాయని, వీటిని జిల్లాలోని వివిధ మండలాలకు పంపడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, లక్ష్మయ్య ఇతర ప్రజా ప్రతినిధులు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు రవాణా చేసిన, సేవించిన కఠిన చర్యలు

చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమానితులకు గంజాయి రాపిడ్ కిట్ ల ద్వారా పరీక్షలు నిర్వహించాలని దానిలో పాజిటివ్ వచ్చినట్లయితే చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. సైబర్ నేరాల్లో నగదును కోల్పోయిన భాధితులు ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ,కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చాడ గ్రామ రేషన్ డీలర్ కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయం

## అండగా నిలిచిన యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం



**మోటకొండూరు, మే 29 (జనంసాక్షి):** విపత్కర పరిస్థితుల్లో ఉన్న తోటి డీలర్ కుటుంబానికి తామున్నామంటూ యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మానవత్వాన్ని చాటుకుంది. మోటకొండూరు మండలం చాడ గ్రామ రేషన్ డీలర్ ఏలూరు చంద్రకళ భర్త మల్లేష్ ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం బాధిత కుటుంబానికి సంఘం తరపున 50,000 రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేష్ గారు మాట్లాడుతూ.. డీలర్ల కుటుంబాలకు ఎలాంటి కష్టం వచ్చినా సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ విపత్కర సమయంలో స్పందించి ఆర్థిక సహాయానికి ముందుకు వచ్చిన మోటకొండూరు మండల అధ్యక్ష, కార్యదర్శులకు, అలాగే ప్రతి ఒక్క రేషన్ డీలర్ కు జిల్లా అధ్యక్షుడు మరియు కార్యవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గంగాదేవి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, ఐతరాజు పార్వతి యాదయ్య, జిల్లా కోశాధికారి ఎడ్ల ఉమా దర్శన్ రెడ్డి, మోటకొండూరు మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎండి. మదర్, నారాయణపురం మండల అధ్యక్షులు దూడల భిక్షంగౌడ్, రెవెళ్ల సత్యనారాయణ మరియు మండల పరిధిలోని రేషన్ డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళ కమిషన్ సభ్యులకు ఆత్మీయ సన్మానం



**నూతనకల్ మే29(జనంసాక్షి)** మహిళ కమిషన్ సభ్యులుగా నియమితులైన తెలంగాణ మలిదశ తోలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి తల్లి కాసోజు శంకరమ్మ తెలంగాణ సాయుధ పోరాట యేదురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను శుక్రవారం నూతనకల్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ మె?త్కుర్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు మద్దెల సురేందర్ గౌడ్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ 'రోలెక్స్' తనిఖీలు

**నేరేడుచర్ల( జనంసాక్షి) :**
ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదక ద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టి పీడిస్తుందని దీనిని తరిమి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది శుక్రవారం నేరేడుచర్ల మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంజా లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామని, డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# ఉపాధి హామీ పథకం నిరుపేదలకు ఆర్థిక చేయూత

## సర్పంచ్ బీమిడీ ప్రదీప్ జీ



**చౌటుప్పల్ మే 29(జనంసాక్షి)**
గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉపాధి హామీ పథకం వంద రోజుల పని కల్పిస్తూ ఆర్థికంగా ఎంతో చేయూత నిస్తోందని స్వాములవారి లింగోటం గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ అన్నారు. 25 ఏళ్ల క్రితం గ్రామాల్లో పనులు లేక పేదలు వలసబాట పడుతున్న సమయంలో, నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అప్పటి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్, అప్పటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ పెద్దల సలహాలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. ఈ పథకం ప్రారంభించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, ఇది నేటికీ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా కొనసాగుతోందని తెలిపారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం స్వాములవారి లింగోటంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ ప్రదీప్ జీ పర్యవేక్షించారు. అనంతరం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి తన సొంత ఖర్చులతో ఉపాధి హామీ కూలీలందరికీ భోజనాలు ఏర్పాటు చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాతరాజు ధనుంజయ్య, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, దేవస్థానం చైర్మన్ కుర్నాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చేవెల్లి కృష్ణ, యూత్ అధ్యక్షుడు చొప్పరి సాయి కుమార్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, నాయకులు బోడిగే ఆనంద్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గంగాపురం నరహరి, పులిగిళ్ల ఇస్తారి, ఢిల్లీ మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, మాజీ దేవస్థానం అధ్యక్షులు ఢిల్లీ జనార్దన్ రెడ్డి, తూర్పింటి ఎల్లయ్య, తూర్పింటి రమేష్, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ చికిలంమెట్ల కళమ్మ, మరియు ఆశవర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో తనిఖీలు నిర్వహించిన లీగల్ మెట్రోలజీ ఇన్స్పెక్టర్

### వినియోగదారులను తూకంలో మోసం చేస్తే కేసులు నమోదు చేస్తాం



**మణుగూరు మే 29 (జనంసాక్షి):**
మార్కెట్లో వాడే డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ త్రాసులు, తూనికలు కొలతలు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ కే సుభాష్ అన్నారు శుక్రవారం మణుగూరు మండలంలోని కిరాణా దుకాణాలు, స్వీట్స్ అండ్ బేకరీ మటన్ చికెన్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వినియోగదారులు హక్కుల పరిరక్షణకు వాణిజ్య కేంద్రాల్లో సరైన తూనికలు కొలతలు ఉండేలా తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. ఎలక్ట్రానిక్ త్రాసులలో ఎక్కడ మోసాలు జరుగుతాయో వినియోదానికి తెలిసేలా అవగాహన కల్పించడం జరుగుతుంది.. ఎలక్ట్రానిక్ మిషన్లో సరైన నెంబర్ చూపించినప్పటికీ అందులో మోసాలు జరుగుతాయన్నారు. వస్తువులపై ఉండే ప్యాకేజీల మీద తయారి తేదీ, గడువు ముగింపు తేదీ, నికర బరువు, గరిష్ట విక్రయ ధర (ఎంఆర్పి) వంటి వివరాలు స్పష్టంగా ముద్రించబడి ఉండాలి. ఎలాంటి ప్యాకేజీల లేకుండా అమ్మకాలు జరిపే వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవడం లేదా జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులు వాడే త్రాసులు డిజిటల్ మిషన్లు ప్రతి సంవత్సరం లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ చే ముద్ర వేయించి ధృవకరించుకోవాలని సూచించారు. తూకంలో మోసాలు చేయడం, ఎక్కువ ధరలకు అమ్మడం, నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిపితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని తెలిపారు.



# మహిళా సంఘం భవనానికి భూమి పూజ

**వలిగొండ, మే 29 (జనంసాక్షి)**
మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో 10 లక్షలతో మంజూరైన మహిళా సంఘం భవనా నికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపోలు గోపి, ఉప సర్పంచ్ రావుల ధనమ్మ పద్మారెడ్డి, వార్డ్ మెంబర్లు దంతూరి జ్యోతి పరమేష్ గౌడ్, రాపోలు మల్లేష్, కునపూరిచిన్న శ్రీశైలం , కార్యదర్శి అపర్ణ, గ్రామ పెద్దలు,మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ హెచ్ జి, సంఘాలకు లోన్ మంజూరు

**నేరేడుచర్ల( జనంసాక్షి )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ ఆధ్వర్యంలో లోన్ మేళా లో భాగంగా 08 సంఘాలకు బ్యాంకు లింకేజీ స్కీమ్ కింద ఒక కోటి రూపాయలు మంజూరు చేస్తు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మెప్మా సిబ్బంది, సమభావన సంఘాల మెంబర్లు, పాల్గొన్నారు.



# వీవోఏ ల సమ్మెకు భారతీయ జనతా పార్టీ మద్దతు

**చింతకాని , మే 29 (జనంసాక్షి):** శుక్రవారం చింతకాని లో ఎంపీడీవో కార్యాల యం ఎదుట, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీవోఏల దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ వీవోఏ వర్కర్లు గత పది రోజుల నుండి చింతకాని ఎంపీడీవో ఆఫీస్ ఎదుట సమ్మె చేయడం జరుగుతుంది. వారి సమ్మెకు మద్దతుగా చింతకాని భారతీయ జనతా పార్టీ నాయకులు సమ్మెలో పాల్గొన్నారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొండా గోపి మాట్లాడుతూ వీవోఏ ల డిమాండ్స్ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలికంగా ఉన్న వాళ్ళ సమస్యకు పరిష్కారం చేయాలని, వీవోఏ లకు కనీస జీతం 20వేల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వివో ఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, సామాజిక ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షలు వరకు కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయా లని, జీవో నెంబర్ 58వ సవరణ చేసి వారికి న్యాయం చేయాలని వారు మాట్లాడారు. సరైన న్యాయం జరగకపోతే వీవోఏ ల తరుపున రాబోయే రోజులలో కలెక్టరేట్ ముట్టడి చేయడానికి భారతీయ జనతా పార్టీ తరఫున మేము సిద్ధంగా సిద్ధంగా ఉన్నామని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను,బుర్ర శ్రీను,ప్రధాన కార్యదర్శిలు గోద మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొండా వెంకన్న, అంజన సిద్ధార్థ, వేముల ఎల్లయ్య, పామర్తి శ్రీను తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆవుల రామారావు..



**కోదాడ,( జనంసాక్షి):**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించి, జైలు జీవితం అనుభవించిన ఆవుల రామారావుకు ఉద్యమకారుల ఫోరంలో కీలక బాధ్యతలు దక్కాయి. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆయన నియమితులయ్యారు. ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ నియామక పత్రాన్ని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ చేతుల మీదుగా శుక్రవారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో రామారావుకు అందజేశారు. ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఫోరం అండగా ఉంటుందన్నారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి, అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు, తుపాకుల. భాస్కర్,నియోజకవర్గం నాయకులుఏనుగుల ఏలేశ్వరావు, మట్టపల్లి శ్రీనివాస్, పొలంపల్లి వెంకటేశ్వర్లు, కొల్లూరి. వెంకటేశ్వర్లు,అనంతగిరి మండల అధ్యక్షులు సైదులు నాయక్,రాష్ట్ర నాయకులు అజాహార్,కొత్త శ్రీనివాస్,కుడుముల రాంబాబు, గుండెపంగు రవి, కుడుముల శివ, రజిని,తమలపాకుల సైదులు పాస్టర్. దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# నెల లో చివరి శనివారం దివ్యంగులకు వయోవృద్ధులకు ప్రత్యేక ప్రజావాణి

**నల్లగొండ,మే 29,(జనంసాక్షి):**
ప్రతినెల చివరి శనివారం మే 30 నాడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 వరకు మాత్రమే ప్రత్యేక ప్రజావాణి దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కృష్ణవేణి జిల్లా సంక్షేమ అధికారిని గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమం మహిళా సంక్షేమ వారోత్సవాలలో భాగంగా దివ్యాంగుల కొరకు మరియు వయోవృద్ధుల కొరకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని వయోవృద్ధులు దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పార్టీ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు

## మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం

- గతంలో మండల పార్టీ కార్యాలయానికి కిరాయి కోసం తాళం వేసిన వ్యక్తి..!
- నేడు మండలంలో నేనే అధ్యక్షున్ని అంటూ పత్రికల ద్వారా అబద్ధపు ప్రచారం..!
- పార్టీ నిబంధనల ప్రకారం త్వరలోనే మండల అధ్యక్షుని ఎంపిక ప్రక్రియ..!



**పినపాక, మే29(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవహరిస్తూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం, కాంగ్రెస్ ఆర్గనైజింగ్ జిల్లా సెక్రెటరీ బోడ రమేష్ స్పష్టం చేశారు. ఇటీవల కొన్ని పత్రికలు, సోషల్ మీడియా వేదికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశాలపై ప్రచారంలోకి వచ్చిన వార్తలపై పార్టీ అధిష్టానం ఆగ్రహంగా ఉందని, ఆ విషయాలపై సమగ్ర విచారణ అనంతరం త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. పార్టీ పేరు చెప్పుకొని ఎవరైనా ప్రజలను, అధికారులను లేదా కార్యకర్తలను బెదిరించే ప్రయత్నాలు చేస్తే అలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ సహించదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి ఒక వ్యవస్థ, క్రమశిక్షణ, నియమ నిబంధనలు ఉన్నాయని, వాటికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొంతమంది వ్యక్తులు తమను తాము మండల అధ్యక్షులుగా ప్రచారం చేసుకోవడం, పత్రికల్లో వార్తలు రాయించుకోవడం జరుగుతోందని, ఇది పార్టీ విధానాలకు వ్యతిరేకమని రామనాథం అన్నారు. ఇప్పటికే జిల్లా నాయకత్వానికి 17 మంది అభ్యర్థులు తమ అప్లికేషన్లను ఇవ్వడం జరిగిందని, జిల్లా నాయకత్వం ఎంపిక చేసిన వారే మండల అధ్యక్షులుగా గుర్తింపు పొందుతారని స్పష్టం చేశారు. అధిష్టానం ప్రకటించబోయే మండల అధ్యక్షున్ని ప్రతి కార్యకర్త గౌరవించాలని కోరారు. గతంలో పార్టీ కార్యాలయానికి ఒక నెల కిరాయి కోసం తాళం వేసిన వారే నేడు పార్టీకి మొత్తం మేమే అని చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు.పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాంగ్రెస్ నాయకుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. వ్యక్తిగత ప్రచారం కోసం పార్టీ పేరును దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ క్రమశిక్షణతో పనిచేసి పార్టీ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీను, భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, ఉప్పాక సర్పంచ్ బాబురావు, ఉప్పాక ఉపసర్పంచ్ కోడెం రామ్ మోహన్ రావు, సంపత్, మార్తా మనోజ్,నక్కల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# 1వ డివిజన్ టీఎన్జీవో కాలనీ నాణ్యత లేని సైడ్ డ్రైనేజీ నిర్మాణం

## కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలంటున్న కాలనీ వాసులు



**ఖమ్మం టౌన్ , మే 29 (జనంసాక్షి):** ఖమ్మం నగరంలో టీఎన్జీవో కాలనీ ఏర్పడి 20 ఏళ్ళు అయిన ఎటువంటి అభివృద్ధికి కాలనీ నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో 1వ డివిజన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీలో సైడ్ డ్రైన్లు మంజూరు కావడం మంజూరైన డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణంలో నాసిరకం సామగ్రిని ఉపయోగించడం వల్ల డ్రైనేజీ గోడలు ఇప్పటికే పగుళ్లు ఏర్పడుతున్నాయని లింక్ రహదారుల వద్ద సైడ్ డ్రైనేజీపై వేస్తున్న స్లాబుల్లో నాణ్యత లేదని ఆరోపించారు. పనులు పూర్తికాకముందే సిమెంట్ పొరలు ఊడిపోతుండటంతో నివాస టీఎన్జీవో కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడ్డారు. అధికారులు వెంటనే పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల డబ్బుతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో అవినీతి, నిర్లక్ష్యం చోటు చేసుకోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి, డ్రైనేజీ పనులను పరిశీలించి సక్రమంగా పూర్తి చేయించాలని, లేదంటే ఆందోళనలు చేపడతామని కాలనీ వాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడ వీరన్న, రిటైర్డ్ ఎంపిడిఓ బానోతు రాంచందర్ రావు, మరియు అనుముల సోమయ్య, నాగాచారి, కొండబోలు గీతారామారావు,మేడెపల్లి రవిబాబు, వెంకటేశ్వర్లు (సిఎం) మారం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు వ్యక్తి మృతి



**బూర్గంపహాడ్ మే 29 (జనంసాక్షి)** వడదెబ్బకు వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో జరిగినది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన యారం చిన్న సుబ్బారెడ్డి (46) వృత్తి రీత్యా తాపీ మేస్త్రి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం పనికి వెళ్ళివచ్చిన తరువాత ఎండవేడిమికి తట్టుకోలేక డీహైడ్రేషన్కు గురైంది. దీంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం భద్రాచలం ఓ ప్రవేట్ వైద్యశాలకు తీసుకువెళ్లారు. అనంతరం పరిస్థితి విష మించడం తో మరొక వైద్యశాలకి తరిలించనప్పటికి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఎండతీవ్రతను తట్టుకోలేక ఇప్పటికే మండలంలో పలువురు వడదెబ్బకు మృతిచెందగా తాజాగా మోరంపల్లి బంజర చెందిన చిన్న సుబ్బారెడ్డి వడదెబ్బతో మృతిచెందడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# ఆసరా పెన్షన్ లబ్ధిదారుల నిరసన..

**యాదగిరిగుట్ట మే 29 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు ఆసరా పెన్షన్ లబ్ధిదారులు. సమయానికి పెన్షన్ లు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గత రెండు నెలల నుండి పెన్షన్ లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక సమస్యల కారణం చూపుతూ సమయానికి పెన్షన్లు ఇవ్వడం లేదని తెలిపారు. పెన్షన్ సమస్యను పరిష్కరించాలంటూ మున్సిపల్ చైర్మన్ కు విన్నవించుకున్నారు. పెన్షన్లు ఇవ్వకుండా పదేపదే తిప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించి పెన్షన్ లు ఇవ్వాలని కోరారు..

### ప్రజల ఆశీర్వాదం తో ఆలేరు నియోజకవర్గంలో

# పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తాం

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట మే 29 (జనంసాక్షి)** ప్రజా ప్రభుత్వం లో రైతులందరికీ సంక్షేమ పథకాలు అంది అభివృద్ధి జరగాలనే లక్ష్యం తో ముందుకు వెళ్తున్నామన్నారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతరుపల్లి మార్గం మధ్యలోని గొల్లగూడెం వద్ద 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న కల్వర్టు కు శంకుస్థాపన చేశారు. గత 10 సంవత్సరాల ధనిక రాష్ట్రంలో జరగని పనులు చేస్తున్నామన్నారు. అప్పుల తెలంగాణ అయిన బీఆర్ఎస్ పాలన లో ఎన్ని తప్పులు చేసిన ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటు. సంక్షేమ అభివృద్ధి రెండు కండ్ల లాగా ముందుకు పోతున్నామన్నారు. ప్రజల ఆశీర్వాదం తో ఆలేరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గొల్లగూడెం లో నిర్మించే కల్వర్టు నిర్మాణం రెండు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెస్తామన్నారు.



# పేదలను కాదని సంపన్నులకు అప్పగిస్తారా...?



**ఖమ్మం కార్పొరేషన్, మే 29 (జనంసాక్షి)** నిలువ నీడ లేక ఎన్నెస్పి కాలువ కట్టలపై గుడిసెలు వేసుకుంటే బలవంతంగా తొలగించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు సంపన్నులు అక్రమిస్తే ఎందుకు నోరెత్తడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. పేదలకు ఒక రీతి, సంపన్నులకు మరో రీతిగా చట్టంలో రాసి ఉందా అని అలా ఉంటే అధికారులు వెంటనే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలోని ఎన్నెస్పి స్థలాల ఆక్రమిత ప్రాంతాలలో -సిపిఐ బృందం పర్యటించింది. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రదేశాల్లో యధేచ్ఛగా నిర్మాణాలు జరుగుతుండటాన్ని పరిశీలించారు. అధికారులు, ఉద్యోగ విరమణ చేసిన అధికారులు, రాజకీయ నాయకులే ఈ ఆక్రమణ దారుల్లో ఉన్నారని సురేష్ తెలిపారు. పేదల గుడిసెలను తొలగించేందుకు -న్యాయస్థానాలను ఆశ్రయించి నిర్లక్ష్యంగా ఎన్నెస్పి కాలువ కట్టలపై పేదల గుడిసెలను తొలగింపజేసిన రాజకీయ -నాయకులే ఇప్పుడు స్థలాలను ఆక్రమించి షెడ్లు వేయడం శోచనీయమన్నారు. ఎన్నెస్పి మేజర్ 2లో 66 అడుగుల వెడల్పున నాగార్జున సాగర్ కాలువ ఉన్నట్లు అధికారులు ధృవీకరించారని 12వ డివిజన్లో అష్టలక్ష్మి దేవాలయం ముందు భాగంలో ఓ వ్యాపారితో మొదలైన ఆక్రమణ గొల్లగూడెం రోడ్డు వెంబడి యధేచ్ఛగా సాగుతుందన్నారు. -ఇప్పటికే కొందరు తమ నిర్మాణాలను పూర్తి చేయగా మరి కొందరు గతంలో ప్రభుత్వం వేసిన ఫెన్సింగ్లను తొలగించి ఆక్రమణలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని సురేష్ తెలిపారు. కొందరు రాజకీయ నాయకులు ప్రోద్బలంతోనే ఇది జరుగుతుందని ఇందులో కొందరు కేవలం స్థలాల ఆక్రమణ కోసమే పార్టీలు మారారని సురేష్ -ఆరోపించారు. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన అధికారులు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకపోగా ఆక్రమణలను పట్టించుకోవడం లేదన్నారు. ఆక్రమణలను తొలగించకపోతే తిరిగి పేదల చేత ఈ స్థలాలను ఆక్రమింపచేసి నివాసాలు ఏర్పాటు చేస్తామని సురేష్ హెచ్చరించారు. అధికార పార్టీకి చెందిన కొందరి ప్రోద్బలమే ఈ ఆక్రమణలకు కారణమని ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని గుర్తెరిగి తగు చర్యలు తీసుకోవాలని సురేష్ డిమాండ్ చేశారు. పరిశీలిన బృందంలో సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి.. రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, సిపిఐ నాయకులు ఉపేందర్, -నర్సింహారావు, సైదులు, మదూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం: రేగా

○రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న హామీల ఊసే లేదు ○కాంగ్రెస్ వలస నాయకులతో అసలు పార్టీకే ఎసరు




**మణుగూరు, మే 29 (జనంసాక్షి):** ఇచ్చిన హామీలను నెరవేర్చలేకప్రజా పాలన పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు శుక్రవారం మణుగూరు మండలంలోని హనుమాన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాలలో అట్టర్ ఫ్లాప్ అయింది రెండున్నర సంవత్సరాలు ప్రజా పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో చేసిన అప్పు కంటే కాంగ్రెస్ చేసిన అప్పే ఎక్కువగా ఉంది. అప్పుల పాలు చేసిందని మా పార్టీని అన్న కాంగ్రెస్ నాయకులు మీరు చేసేదేంటని మండి పడ్డారు. అప్పు లేకుండానే అభివృద్ధి చేసి చూపిస్తే అవతలి వాళ్ళని అనే హక్కు కుంటుంది. ఇవాళ సిరుల తల్లి సింగరేణి లాభాల బాటలో నడిచే సంస్థను రూ 4 వేల కోట్ల అప్పుల్లోకి నెట్టేశారు. వ్యవసాయ రంగంలో కొత్త రకం విత్తనాలను తీసుకొచ్చి ఎకరానికి నాలుగు నుంచి ఐదు బస్తాలు ఎక్కువగా పండుతుంది దాన్ని రానివ్వకుండా రైతులనోట్లో మన్నుకొట్టారు. కళ్యాణ లక్ష్మీ పథకం కింద తులం బంగారం, స్కూటీలు, మహిళలకు రూ. 2500 ఇలాంటి కొన్ని పథకాలు ఇంకా మొదలే పెట్టలేదు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయ మాటలు చెప్పి కాలం వెళ్ల దీస్తున్నారు. ఇంకా రెండు సంవత్సరాల కాలంలో ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలు తెలుసుకోవాలి. అసలు ఇస్తారో లేదో తెలియదు. సరైన పంటలు రాక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఏ ఒక్క ఎమ్మెల్యే గాని ఎంపీ గాని వాళ్ళ దగ్గరికి వెళ్లిన దాఖలు లేవు ఇదే కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రాక ముందు ఒడ్లు కొనకపోతే గద్దె దిగిపోతాం అన్నారు మరిప్పుడు ఎవరూ దిగాలి గద్దె... రైతు దగ్గర నుంచి ప్రతి గింజ కొనాలి అన్నారు ఇంతవరకు ఎవరు రైతు దగ్గరికి వెళ్లిన పరిస్థితి కనిపించడం లేదు.

**ఒరిజినల్ టు డూప్లికేట్:**

కాంగ్రెస్ పార్టీలో ఒరిజినల్ నాయకుల కంటే డూప్లికేట్ నాయకులే ఎక్కువ చలామనవుతున్నారు. ఏ పార్టీ లోనైనా పాతతరం నాయకులు నిర్దిష్ట సిద్ధాంతాన్ని నమ్ముకుని పనిచేస్తుంటారు డూప్లికేట్ నాయకులంటే వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నాయకులు ప్రభావం ఎక్కువగా ఉండటంవల్ల వాళ్లే ప్రభుత్వాన్ని పార్టీని శాసిస్తున్నారు మొదటినుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న పాత నాయకులను వలస నాయకులు తొక్కేస్తున్నారు. కాంగ్రెస్ లో అప్పుడున్న సిద్ధాంతాలు నమ్మకాలు కింది స్థాయి నాయకులకు భరోసా ఉండేది. ఇప్పుడు డూప్లికేట్ నాయకుల వల్ల ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమై అసలు పార్టీకే చెడ్డ పేరు తెస్తున్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికి మొండి చేయి చూపిస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు ప్రజలు మేల్కొనాలని హితవు పలికారు.

కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో నాయకులని ప్రజలని మోసం చేసింది. ఇప్పటికైనా ప్రజలు మేల్కొనాలి కెసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని తన సత్తా చూపించారు బిఆర్ఎస్ పార్టీ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయి ఏదో మార్పు వస్తుందని ఆశపడి వెళ్లారు ఇప్పుడు అందరికీ అర్థమైంది.. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ అధికారులకు వస్తుంది ఎవరు వస్తాన్న వద్దనేది లేదు. ఎప్పుడు తలుపులు తెరిచే ఉంటాయి. నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడూ భరోసా కల్పిస్తోంది. నమ్ముకున్న ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు..

## అనాటి నాయకుల త్యాగాలను మరవద్దు

**ఖమ్మం కార్పొరేషన్, మే 29 ( జనంసాక్షి)**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) 12 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపిటీఎఫ్ గా ఉన్నప్పుడు సంఘంలో పనిచేసిన సీనియర్ నాయకులు జూమ్ ద్వారా ఆన్లైన్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు బి లక్ష్మయ్య, చల్లి బాబురావు, సాధినేని పూర్ణచందర్రావు, శ్రీమతి చూడామణి, కే రామ్మోహన్ తదితర నాయకులు మాట్లాడారు. ఆనాటి త్యాగాలను నేటి తరాలకు గుర్తు చేశారు. ఆంధ్ర నాట వెలసిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులకు సంఘం పెట్టుకునే హక్కును సాధించిందని గుర్తు చేశారు. చెన్నుపాటి, సింగరాజుల త్యాగాలతో నిర్మితమై, విస్తరించి లక్షలాది ఉపాధ్యాయులకు అండగా నిలిచిందని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రంలో అతి పెద్ద ఉపాధ్యాయ సంఘం ఉండి, తెలంగాణ ఏర్పడిన తర్వాత టిపిటిఎఫ్ గా మారిందని అన్నారు. ఈ తరం ఉపాధ్యాయులు ఆనాటి నాయకుల త్యాగాలను వారు అందించిన అనేక ఆర్థిక ఫలాలను మర్చిపోకుండా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థులకు రక్షగా, ప్రైవేటు విద్యా సంస్థల వ్యాప్తిని నిరోధించడంలో టి పి టి ఎఫ్ కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. విద్యా రంగంలో వస్తున్న అనేక మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందరికీ సమాన కామన్ స్కూల్ విద్యా విధానం కోసం పోరాడాలని తెలిపారు. నేడు సంఘంలో ప్రశ్నించే నాయకత్వాన్ని పక్కకు పెడుతూ, గాలివాటంగా వెళుతూ సమస్యల పరిష్కారంలో వెనుకబడి పోవడం వలనే రాను రాను ఉపాధ్యాయులకు దూరం అవుతూ ఉన్న స్థితి కనపడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే ఇప్పటికైనా ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉపాధ్యాయ ఉద్యమాలే శరణ్యమని భావించి ఉమ్మడి ఉద్యమాల వైపు టి పి టి ఎఫ్ ముందు వరుసలో ఉండాలని అందుకు నాయకత్వం ఒక విజన్ తో పని చేయాలని ఆకాంక్షించారు. కేవలం ఒక పార్టీ మూసలో పనిచేస్తే సంఘం నిర్వీర్యం అవుతుందని ఆ వైపుగా కొందరు ప్రయత్నం చేస్తున్నారని వారి ప్రయత్నాలను తిప్పికొట్టి సంఘాన్ని రక్షించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని కోరారు, కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు, ఈజీఆర్ వెస్లీ, హనుమంతరావు, ఆదినారాయణ, కిషన్ రావు, ఎన్ రవి, తిరుమల్, వసంతరావు, ఆర్ యాదగిరి, కురసం వెంకటేశ్వర్లు,బి లక్ష్మీ కుమార్, బి హనుమంతు, సుధాకర్ రెడ్డి,వాసిరెడ్డి శేషగిరిరావు,ఎం శంకర్రావు, చిరుమామిళ్ల రాంబాబు,జ్యోతి తదితర ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నాయకులు ఈరోజు జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

## పెట్రోల్,డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

**ఖమ్మం రూరల్, మే 29 (జనంసాక్షి):** పెరిగిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలంలోని ఎం. వెంకటాయపాలెం గ్రామంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బండెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావు లు మాట్లాడారు..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై నిరంతరం ధరల భారం మోపు తోందని,ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల అనంతరం కమర్షియల్ గ్యాస్ ధరలను భారీగా పెంచడమే కాకుండా, ఇటీవల పెట్రోల్,డీజిల్ ధరలను పలుమార్లు పెంచి సామాన్య ప్రజల జీవితాలను మరింత భారంగా మార్చిందన్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం అన్ని రంగాలపై పడు తుందని,ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ట్రాక్టర్లు, విత్తనాలు,ఎరువులు, పురుగు మందుల ధరలు పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అలాగే రవాణా చార్జీలు పెరగడంతో బస్సు చార్జీలు,నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు.పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఎడ్లపల్లి ఉపేందర్, డివిజన్ నాయకులు కుర్ర వెంకన్న,రెంటాల యాదగిరి,వీర్ల వెంకట అప్పారావు,మండల నాయకులు గుడిచుట్టూ మాధవరావు, మహంకాళి ఉప్పలయ్య,కూసు మోహన్ రెడ్డి,కందుల స్వామి,తోకల పెద్ద వెంకన్న, భయ్యా శ్రీనివాసరావు, కొత్త రమేష్, అక్కి వెంకన్న, అక్కి నాగరాజు, పాలాది వెంకన్న, అవిరేని వెంకన్న, గుమ్మడి వీరబాబు, కే. రమేష్, భోగి సత్యం, దరిపెల్లి లక్ష్మయ్య, తోకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ సీనియర్ నాయకుడు బోజడ్ల వెంకయ్య మృతి



**ఖమ్మం రూరల్, మే 29 (జనం సాక్షి):** ఖమ్మం రూరల్ మండలంలోని మంగళ గూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు బోజడ్ల వెంకయ్య (95) అనారోగ్యంతో శుక్రవారం ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి ఒక కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పగిళ్ల వీరభద్రం, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ సర్పంచ్ బండి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధన కోసం వివోఏలు ప్రదర్శన

**ఉద్యోగ భద్రత కల్పించాలంటూ డిమాండ్**



**పెనుబల్లి, మే 29 (జనంసాక్షి)**

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పేదలకు సేవ చేసే తమ పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగ భద్రత కల్పించాలంటూ శుక్రవారం పెనుబల్లి మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎంఆర్ఓ కార్యాలయం నుండి వి ఎం బంజర్ రింగ్ సెంటర్ వరకు ప్రదర్శన కొనసాగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు ప్రదర్శన ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రజలకు 50 రకాల సేవలను అందిస్తున్న వివోలకు ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండలో సైతం ఉద్యోగ భద్రత కోసం మహిళలు చేస్తున్న నిరసన కార్యక్రమాలకు ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి వివో కి పదోన్నతి కల్పించి 20,000 వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమలో మండలంలోని వివోలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుర్తుతెలియని మహిళ మృతదేహానికి అంత్యక్రియలు

**ఖమ్మం, (జనంసాక్షి) :**

ఈ నెల 20వ తేదీ రాత్రి సమయంలో రైల్వే పోలీస్ పరిధిలోని దానవాయిగూడెం ప్రాంతంలో మూడో లైన్ రైల్వే పట్టాల పక్కన సుమారు 40 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని మహిళ మృతదేహం కుళ్లిపోయి, గుర్తుపట్టలేని స్థితిలో కనిపించింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరిచారు. ఇప్పటివరకు మృతదేహాన్ని స్వీకరించేందుకు ఎవరూ రాకపోవడంతో, మార్చురీలో మృతదేహం మరింత కుళ్లిపోయి పురుగులు పట్టి దుర్వాసన వస్తున్న పరిస్థితి నెలకొంది. పోస్టుమార్టం పూర్తి చేసిన రైల్వే పోలీసులు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు అన్నం ఫౌండేషన్ కు సమాచారం అందించారు. దీనితో ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభ్యులు మార్చురీకి చేరుకొని, రైల్వే పోలీసులు మరియు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం తెల్లని వస్త్రంలో చుట్టి, పూలు మరియు పూలదండలతో ఘనంగా నివాళులర్పించి నగరంలోని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించారు. హిందూ సంప్రదాయ పద్ధతిలో దహన సంస్కార కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## పేరుకే పెట్రోల్ బంకులు

# సౌకర్యాలు మొత్తం నీల్!?




**• పని వేళల్లో కరెంటు పోతే పనిచేయని జనరేటర్లు?**

**• కరెంటు పోతే వినియోగదారులకు తీవ్ర ఇక్కట్లు?**

**• అధికారుల పర్యవేక్షణ కరువుతో ప్రజల్లో ఆగ్రహం!?**

**అన్నపురెడ్డిపల్లి మే 29 (జనంసాక్షి)**
మండల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రైవేటు ప్రభుత్వ పెట్రోల్ బంకులలో కనీస సదుపాయాలు లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కాలకుత్యాలు తీర్చుకునే విశ్రాంతి గదులు మరియు విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో జనరేటర్లు పనిచేయకపోవడంతో గంటల తరబడి వాహనదారులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పెట్రోల్, డీజిల్ కోసం బంకులకు వచ్చిన వినియోగ దారులు కరెంటు పోగానే నిరాశతో వెనుదిరుగుతున్నారు. బంకులలో జనరేటర్లు పేరుకే ఉన్నప్పటికీ పనిచేసే పరిస్థితి లేక వినియోగదారులు తిరిగి వెళ్ళిపోయే పరిస్థితి. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, వ్యవసాయ పనుల కోసం వచ్చిన రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అదేవిధంగా పలు బంకులలో తాగునీరు, మరుగుదొడ్లు, గాలి నింపే యంత్రాలు వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా సరిగా లేవని ప్రజలు మండిపడుతున్నారు. రాత్రి సమయాల్లో సరైన వెలుతురు లేకపోవడం విష సర్పాలు సైతం ఆవరణలోకి ప్రవేశిస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు . పెట్రోల్ బంకుల నిర్వహణపై సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించడం లేదనే అందువల్లనే ఇటువంటి సంఘటనలను చోటుచేసుకుంటు న్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం అన్ని సదుపాయాలు ప్రైవేటు ప్రభుత్వ బంకులకు అధికార యంత్రాంగం కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పెట్రోల్ బంకులలో కనీస సదుపాయాలు కల్పించడంతో పాటు పనిచేయని జనరేటర్లను వెంటనే మరమ్మతు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ పై ఈడి దాడులు దుర్మార్గం

### సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు

### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**ఖమ్మం, (జనంసాక్షి) :**
కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు పినరై విజయన్ మరో 10 మందిపై కేంద్ర బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా తమ చెప్పు చేతుల్లో కొనసాగుతున్న ఈ డి. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రేట్ సంస్థతో కేరళ మాజీ సీఎం ఇంటిపై దాడులు చేయించడం దుర్మార్గపు చర్య అని, రాజకీయ కక్ష తో ఈ చర్యలకు బి జేపీ ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మండి పడ్డారు. ఈ డి తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతున్నా యని దానివల్ల నే బిజెపి ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు.కేరళ మాజీ ముఖ్యమంత్రి ఇంటిపై ఈడి దాడులకు నిరసనగా సిపిఐ (ఎం )పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ,ఈ డి సంస్థ దిష్టిబొమ్మను శుక్రవారం పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు .అనంతరం పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు అతిథులు గా పాల్గొనిమాట్లాడారు కేరళ రాష్ట్రంలో ఎన్నికల ముందు బిజెపి కాంగ్రెస్ పార్టీలు కలిసి ఉమ్మడిగా పినరై విజయన్ పై తప్పుడు ప్రచారం చేశారాన్నారు. ఎన్నికల అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ. కేరళ ముఖ్యమంత్రి సతీశన్ ఢిల్లీలో చర్చలు చేసి ఆ సందర్భంగానే విజయన్ ఇంటిపై ఈడి దాడులను చేయించడం జరిగిందన్నారు. ఇది రాజకీయ దుర్బుద్ధితో సిపిఎం పార్టీని కేరళ మాజీ ముఖ్యమంత్రి విజయన్ అప్రతిష్టపాలు చేయడం కోసం కేంద్ర బిజెపి . రాష్ట్ర కాంగ్రెస్ ఈ దుర్మార్గపు చర్యలకు పూనుకున్నదనీ ధ్వజమెత్తారు.ఈ చర్యలను ఖండిస్తూ కేరళ రాష్ట్రవ్యాప్తంగా. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విజయన్.కు సిపిఐ (ఎం )పార్టీకి మద్దతుగా ఉద్యమాలు జరుగుతున్నాయనీ తెలిపారు.దీనిలో



భాగంగా నే పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆద్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం )పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస రావు,త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా మల్లిఖార్జున్,ఎస్. కె సైదులు, పోతు రాజు జార్జి,పార్టీ సీనియర్ నాయకులు బండారు యాలయ్య, త్రీ టౌన్ నాయకులుబండారు సునీత, ఎస్. కె.బాబు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రంగు హనుమంత చారి. సారంగి పాపారావు, హెచ్.పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఖమ్మం కార్పొరేషన్, మే 29 (జనంసాక్షి)**
నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 31న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము తెలిపారు. నగరంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, నేత్ర, చర్మవ్యాధులు, ఈఎన్‌టీ, స్త్రీరోగాలు, శిశు వైద్యం, యూరాలజీ, న్యూరో, సైకియాట్రీ తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించనున్నారు. రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్‌రే, మామోగ్రామ్ వంటి పలు వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు.సమాజ సేవలో భాగంగా నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు అవసరమైన వైద్య సలహాలు, పరీక్షలు పొందేందుకు ఈ శిబిరం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

# పెన్షన్ల కోసం దరఖాస్తుల వెల్లువ

**పెనుబల్లి, మే 29(జనం సాక్షి)**
పెనుబల్లి మండలంలో ఆసరా పెన్షన్ల కోసం 57 సంవత్సరాలు దాటిన పేద వృద్ధుల నుంచి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అధికారులకు అందుతుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటిసారిగా 57 ఏళ్లు దాటిన వారి నుంచి దరఖాస్తులు తీసుకుంటుంది. జూన్ రెండు నుంచి కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించగానే వందలాది మంది పేదలు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు అందజేస్తున్నారు. కొత్త పెన్షన్లు మంజూరు గాక ఇప్పటికీ ఐదు సంవత్సరాలు పైగానే అవుతున్నట్లు వృద్ధులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తు చేసే వారికి ప్రస్తుత వయసు 60 సంవత్సరాలు పైగానే దాటుతుంది. వృద్ధులతోపాటు పేద వితంతువులకు కూడా కొత్తగా పెన్షన్లు మంజూరు కాక చాలా సంవత్సరాలయింది. తెల్ల రేషన్ కార్డుతో పాటు మూడు ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్నవారు కొత్త పెన్షన్లకు అర్హులు అవుతారని అధికారులు వెల్లడి చేయడంతో ప్రతి గ్రామంలో అర్హులైన పేదలు వందల సంఖ్యలో ఉంటున్నారు. దీంతోపాటు పెన్షన్ అర్హతకు లబ్ధిదారుల ఇంట్లో వారి కుమారులు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండకూడదు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**ఖమ్మం కార్పొరేషన్ మే 29 ( జనంసాక్షి )**
కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు పినరై విజయన్ మరో 10 మందిపై కేంద్ర బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా తమ చెప్పు చేతుల్లో కొనసాగుతున్న ఈ డి. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రేట్ సంస్థతో కేరళ మాజీ సీఎం ఇంటిపై దాడులు చేయించడం దుర్మార్గపు చర్య అని, రాజకీయ కక్ష తో ఈ చర్యలకు బి జేపీ ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మండి పడ్డారు. ఈ డి తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతున్నాయని దానివల్ల నే బిజెపి ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు.కేరళ మాజీ ముఖ్యమంత్రి ఇంటిపై ఈడి దాడులకు నిరసనగా సిపిఐ (ఎం )పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ,ఈ డి సంస్థ దిష్టిబొమ్మను శుక్రవారం పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు .అనంతరం పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు అతిథులు గా పాల్గొనిమాట్లాడారు కేరళ రాష్ట్రంలో ఎన్నికల ముందు బిజెపి కాంగ్రెస్ పార్టీలు కలిసి ఉమ్మడిగా పినరై విజయన్ పై తప్పుడు ప్రచారం చేశారాన్నారు. ఎన్నికల అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ. కేరళ ముఖ్యమంత్రి సతీశన్ ఢిల్లీలో చర్చలు చేసి ఆ సందర్భంగానే విజయన్ ఇంటిపై ఈడి దాడులను చేయించడం జరిగిందన్నారు. ఇది రాజకీయ దుర్బుద్ధితో సిపిఎం పార్టీని కేరళ మాజీ ముఖ్యమంత్రి విజయన్ అప్రతిష్టపాలు చేయడం కోసం కేంద్ర బిజెపి . రాష్ట్ర కాంగ్రెస్ ఈ దుర్మార్గపు



చర్యలకు పూనుకున్నదనీ ధ్వజమెత్తారు.ఈ చర్యలను ఖండిస్తూ కేరళ రాష్ట్రవ్యాప్తంగా. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విజయన్.కు సిపిఐ (ఎం )పార్టీకి మద్దతుగా ఉద్యమాలు జరుగుతున్నాయనీ తెలిపారు.దీనిలో భాగంగా నే పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆద్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

# కేన్స్ నుంచి తిరిగొచ్చిన రష్మీ ఠాకూర్‌కు పోచంపల్లి చేనేత వర్గాల ఘన స్వాగతం

**భూదాన్ పోచంపల్లి, మే 29(జనం సాక్షి):**
79వ కేన్స్ ఫెస్టివల్‌లో పోచంపల్లి ఇక్కత్ ను ప్రపంచ వేదికపై ప్రదర్శించి తిరిగొచ్చిన తెలంగాణ ఇక్కత్ బ్రాండ్ అంబాసడర్ రష్మీ ఠాకూర్‌కు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోచంపల్లి చేనేత వర్గాలు ఘన స్వాగతం పలికాయి. పోచంపల్లి హ్యాండ్లూమ్ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, మహిళా పాల్గొని రష్మీ ఠాకూర్‌ను ఘనంగా సన్మానించారు. కేన్స్ రెడ్ కార్పెట్‌పై పోచంపల్లి ఇక్కత్ తో రూపొందించిన ప్రత్యేక దుస్తుల్లో కనిపించిన రష్మీ ఠాకూర్ తెలంగాణ చేనేత వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా రష్మీ ఠాకూర్ మాట్లాడుతూ ఈ గౌరవం పోచంపల్లి చేనేతలందరికి చెందుతుందని తెలిపారు. తడక రమేష్ మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ కు ప్రపంచ గుర్తింపు తీసుకురావడం చేనేత రంగానికి గర్వకారణమన్నారు.





## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం

### మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, మే 29 (జనంసాక్షి):**
కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, సర్పంచ్ సిలువేరు లక్ష్మయ్య , మాజీ కౌన్సిలర్ గుండు మధు, నాయకులు సిలువేరు బాల నర్సింహా, బత్తుల శ్రీశైలం గౌడ్, కర్నాటి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం చివ్వెంల మండలం వల్లభాపురంలోని జగన్మాత పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీ లో ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడింగ్ చేయాలని అన్నారు. మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల తహశీల్దార్ చంద్రశేఖర్, రైస్ మిల్ యజమాని జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత సురక్షిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
పరిశ్రమల్లో పని చేసే కార్మికుల ప్రాణ రక్షణే ప్రథమ ప్రాధాన్యతగా భావించి, జిల్లాలో సున్నా ప్రమాదాలు లక్ష్యంతో భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. జిల్లాలో పారిశ్రామిక ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలెక్టరేట్‌లో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ ఉన్నత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు, వైద్య నిపుణులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మేజర్ యాక్సిడెంట్ హజార్డ్ ఫ్యాక్టరీలు తమ సంస్థల పరిధిలోని ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ లను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించేలా పరిశ్రమలు, జిల్లా యంత్రాంగం, ఫైర్ సర్వీసులు, పోలీస్, వైద్య, రవాణా శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేయలన్నారు. జిల్లాలో ప్రభుత్వ అధికారులు పరస్పర సహకారంతో బాధ్యతాయుతంగా పనిచేసి, సూర్యాపేటను ప్రమాదాలు లేని సురక్షితమైన జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎఫ్ఓ, రవాణా శాఖ అధికారులు, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కెవి.శ్రీదేవి, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### సమయస్ఫూర్తితో స్పందించిన జువారి సిబ్బంది..

## తప్పిన భారీ ప్రమాదం!

### ముక్త్యాల రోడ్డులో అంటుకున్న మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ ఇంజన్ సేఫ్టీ సిబ్బంది

**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలోని ముక్త్యాల రోడ్ లో గల రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పైపులు ఉండే స్టాక్ పాయింట్ వద్ద ఉన్న నివాస గృహాల దగ్గరలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు,ఆ మంటలు చుట్టు పక్క ల మొత్తం వ్యాపించి రాజీవ్ గాంధీ లిఫ్ట్ పైపులు దగ్గరలోకి వస్తాయని గ్రహించి గ్రామానికి చెందిన దేశాల దశరథరామ య్య వెంటనే విషయం తెలుసుకొని దగ్గరలోని జువారి సిమెంట్ యాజమా న్యానికి తెలుపగా వాళు వెంటనే స్పందించి ఫైర్ ఇంజన్ ను ఏర్పాటు చేశారు,ఈ ఫైర్ ఇంజన్ సిబ్బందితో కలిసి మూడు గంటలు నిరంతరాయం గా మంటలు ఆర్పారు. ఈ కార్యక్రమం లో దేశాల దశరథరామయ్య మరియు ఫైర్ సేఫ్టీ సిబ్బంది మరియు గ్రామప్రజ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల వైఖరితో సంక్షోభంలోకి వ్యవసాయ రంగం

### మాజీ జెడ్పీటీసీ, హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
వ్యవసాయ రంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టి వేయబడి అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం హుజూర్‌నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వం లోని బిఆర్ఎస్ ప్రభుత్వంలో కరోనా కష్ట కాలంలో ఆర్థిక గడ్డు పరిస్థితులలో కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాడు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో రైతులు పండించిన పంటను చివరి కేజీ వరకు నాటి ప్రభుత్వం కొనుగోలు చేయడమే కాక రైతులకు కావల సిన కాంప్లెక్స్ ఎరువులకు కానీ, యూరియా కానీ, ఎటు వంటి కొరత లేకుండ సకాలంలో రైతులకు అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకొని అన్నదాతలకు అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసాను ఎగ్గొట్టడంతోపాటు సకాలంలో యూరియాని అందించకపోవడం వల్ల రైతుల దళారుల దగ్గర అధిక మొత్తం చెల్లించి కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోయారని, అంతేగాక రైతుల పండించిన పంటను కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అనేక మంది రైతులు ఎండలకు గుండె ఆగి పిట్టల రాలి పోతున్నారని బాధపడ్డారు. ప్రభుత్వాలు కాంప్లెక్స్ ఎరువుల ధరలను, డీజిల్, పెట్రోల్ ధరలను అడ్డగోలుగా పెంచడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కాక ఆత్మహత్యలే శరణ్యమై మొత్తం వ్యవసాయ రంగమే సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ ఇప్పటికీ గ్రామాల్లో సహకార సంఘాలకు కాంప్లెక్స్ ఎరువులను సరఫరా చేయకుండా మార్క్ఫెడ్ అధికారులు నిర్లక్ష్యంగా చోద్యం చూస్తున్నారు అని దీంతో రైతులు భవిష్యత్తులో కాంప్లెక్స్ ఎరువుల కొరత ఏర్పడుతుందన్న ఉద్దేశంతో ప్రైవేట్ షాపులలో అధిక మొత్తం చెల్లించి ఎరువులను కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా సహకార సంఘాలకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్న డీఏపీ తో పాటు అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులు, యూరియా అందుబాటులో



ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ ఆలీ, సారెడ్డి భాస్కర్ రెడ్డి ,సర్పంచ్ అద్దంకి సైదేశ్వర రావు, మాజీ ఎంపీటీసీ చికూరి రాజారావు, మాజీ సర్పంచులు కీత జయమ్మ ధన మూర్తి , పత్తిపాటి రమ్య నాగరాజు, పల్లె నాగిరెడ్డి, వుస్తెల లింగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లు మల్లెపల్లి వీరబాబు, రెక్కల శాంబి రెడ్డి, మునీర్, సాముల మట్టారెడ్డి, చెడపనీగు వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, హుస్సేన్ మియా, సాతులూరి వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డి, వెంకటయ్య, అశోక్ నాగరాజు, రాంబాబు, కిషోర్ , వీరబాబు, నరసింహ, మొహమ్మద్ ద్ తదితరులు పాల్గొన్నారు.